A1TV NEWS

APTEL 2023/16425

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)
సెల్: 8121133006
9494220260
ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


సంచిక :01 సంపుటి : 102 బుధవారం అక్టోబర్ 25 - 2023 పేజీలు 4. వేల :4 /

## నేడు నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిజం గెలవాలి బస్సు యాత్ర ప్రారంభం.

ఆంధ్ర ప్రగతి తిరుపతి అక్టోబర్ 24: తిరుపతి జిల్లాలో నిజం గెలవాలి కార్యక్రమంను నారా భువనేశ్వరి ప్రారంభిస్తున్నట్లు . టీడీపీ నేత, మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం తిరుపతి మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో .టీడీపీ మాజీమంత్రి ఎన్ అమర్నాథ్ రెడ్డి నారా భువనేశ్వరి పర్యటన వివరాలు తెలియజేశారు. అంతేకాక, చిత్తూరు ఎస్పీ రిశాంత్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తిరుపతి జిల్లాలో నిజం గెలవాలి అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మూడు రోజుల పాటు నారా భువనేశ్వరి తిరుపతి జిల్లాలో పర్యటించనున్నట్లు చెప్పారు. సోమవారం సాయంత్రం 6 గంటలకు తిరుపతి విమానాశ్రయానికి నారా భువనేశ్వరి చేరుకుంటారని, మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆశీస్సులు తీసుకున్న అనంతరం తిరుపతిలో పర్యటించి తిరుపతిలోనే బస చేస్తారన్నారు.

మిగతాది 2లో...




## ఈనెల 26 నుండి సామాజిక న్యాయ బస్సు యాత్ర ప్రారంభం.

ఆంధ్ర ప్రగతికి తాడేపల్లి అక్టోబర్ 24:
ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారమే లక్ష్యంగా వైఎస్ జగన్ నేతృత్వంలోని వైసీపీ వ్యూహాలు రచిస్తోంది. నేతల వరుస పర్యటనలు, యాత్రలతో నిత్యం ప్రజల్లో ఉండేలా కార్యాచరణ సిద్ధం చేస్తోంది పార్టీ. అందులో భాగంగా బస్సుయాత్ర చేయాలని సీఎం జగన్ నిర్ణయించారు. సామాజిక న్యాయ యాత్ర పేరుతో జరిగే ఈ బస్సు యాత్రలో భాగంగా రోజూ మూడు ప్రాంతాల్లో వైసీపీ నేతలు పర్యటించనున్నారు.

2



## నిజం గెలిస్తే చంద్రబాబు జీవితకాలం జైల్లో ఉంటారు -మంత్రి రోజా

ఆంధ్ర ప్రగతి తిరుపతి అక్టోబర్ 24:
నిజం గెలిస్తే జీవితకాలం చంద్రబాబు జైల్లో ఉంటారనీ, ఆయనతో పాటూ లోకేష్, భువనేశ్వరి కూడా జైలుకి వెళ్ళే అవకాశం ఉందని ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్.కే.రోజా విమర్శించారు.మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారి నైవేద్యం విరామ సమయంలో ఆమె స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం తర్వాత ఆలయం నుంచి బయటకు వచ్చిన ఆమె చంద్రబాబు, లోకేష్, నారా భువనేశ్వరి, పవన్ కళ్యాణ్ లపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.

## ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో...

### - వీడియోను రీట్వీట్ చేసిన కేటీఆర్

కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నిర్దిష్ట పరిమితి ఉచిత విద్యుత్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మంగళవారం ఓ ట్వీట్ చేశారు. కర్ణాటకలో ఇచ్చిన ఉచిత విద్యుత్ హామీని అమలు చేయడం లేదని, ఇందుకు నిదర్శనం ఇదే అనే అభిప్రాయం వ్యక్తం చేస్తూ ఓ వీడియోను షేర్ చేశారు. ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో అని క్యాప్షన్ పెట్టారు.యాక్యువల్ ఇండియా అనే ఎక్స్ హ్యాండిల్ (ట్విట్టర్ హ్యాండిల్) ద్వారా కర్ణాటకకు చెందిన ఓ వీడియో వైరల్‌గా మారింది. అందులో పేర్కొన్న దాని ప్రకారం తమకు కరెంట్ ఇస్తారా? లేక మొసలిని సబ్ స్టేషన్‌లో వదలాలా? అంటూ కర్ణాటక రైతులు కొంతమంది ఓ ట్రాక్టర్‌లో ఓ మొసలిని తీసుకు వచ్చారు. దీనిని కేటీఆర్ రీట్వీట్ చేసి, ముందుంది మొసళ్ల పండుగ అంటే ఇదేనేమో అని చురకలు అంటించారు. కర్ణాటక ఎన్నికల్లో ఇచ్చిన 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని కాంగ్రెస్ తెలంగాణలోనూ ఇచ్చింది.

## అమిత్ షాతో భేటీ కానున్న పవన్ కల్యాణ్.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 24: కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ భేటీ కానున్నారు. ఈ నెల 27న అమిత్ షాను కలవనున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల గురించి ఈ భేటీలో ఇరువురు నేతలు చర్చించనున్నారు. టీఎస్ అసెంబ్లీ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని ఇప్పటికే పవన్ ను బీజేపీ కోరింది. మరోవైపు తెలంగాణలో కొన్ని స్థానాల్లో పోటీ చేయాలనే పట్టుదలతో జనసేన ఉంది. ఈ నేపథ్యంలో అమిత్ షాతో పవన్ భేటీ కీలకం కాబోతోంది. పవన్ తో ఈ నెల 18న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ లు భేటీ అయ్యారు. జీహెచ్ఎంసీ ఎన్నికల సమయంలో బీజేపీకి జనసేన సంపూర్ణ మద్దతును ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇక ఈ ఎన్నికల్లో 32కి పైగా స్థానాల్లో పోటీ చేయాలని జనసేన భావిస్తోంది. ఎక్కడి నుంచి పోటీ చేయాలనే జాబితాను కూడా ఇప్పటికే జనసేన విడుదల చేసింది. ఈ జాబితాలో కూకట్ పల్లి, శేరిలింగంపల్లి నియోజకవర్గాలు కూడా ఉన్నాయి. సూర్యాపేటలో ఈ నెల 27న జరిగే ప్రచార సభలో పాల్గొనేందుకు అమిత్ షా వస్తున్నారు. ఈ సందర్భంగా అమిత్ షాను పవన్ కల్యాణ్ కలవనున్నారు. సీట్ల సర్దుబాటుపై వీరు చర్చించే అవకాశం ఉంది.



## ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీ నుంచి కవితకు ఆహ్వానం



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బ్రిటన్ లోని ప్రపంచ ప్రఖ్యాత ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ నుంచి ఆహ్వానం అందింది. 'డెవలప్ మెంట్' ఎకనామిక్స్ అనే అంశంపై ప్రసంగించాలంటూ ఆక్స్ ఫర్డ్ యూనివర్సిటీ యాజమాన్యం కవితను ఆహ్వానించింది. ఈ కార్యక్రమం ఈ నెల 30న జరగనుంది. ఈ కార్యక్రమంలో కవిత తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కీలకోపన్యాసం చేయనున్నారు. మరోవైపు ఇటీవల బ్రిడ్జ్ ఇండియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొనేందుకు కవిత లండన్ లో పర్యటించిన సంగతి తెలిసిందే.

## ఏపీ ఆర్థిక స్థితిపై ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలి.

### -బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి.

ఆంధ్ర ప్రగతి విజయవాడ అక్టోబర్ 24: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక స్థితి అంచన కోసం ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని భారతీయ జనతా పార్టీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి.. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరారు.రాష్ట్ర పర్యటనకు వచ్చిన కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌తో మంగళవారం పురంధేశ్వరి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు కీలక అంశాలను వివరిస్తూ కేంద్ర మంత్రికి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్లు, ముఖ్యంగా బేవరేజ్ కార్పొరేషన్ వంటి సంస్థల పైన కేంద్ర ప్రభుత్వం దర్యాప్తు జరిపించాలని కోరారు. ఈ మేరకు నిర్మలా సీతారామన్‌కు ఇచ్చిన వినతి పత్రంలోని ప్రధాన అంశాలపై పురంధేశ్వరి ప్రకటన విడుదల చేశారు.
"ఈ ఏడాది జులై 26న ఆర్థిక అవకతవకలు, అప్పటి వరకు చేసిన మొత్తం అప్పులు రూ. 10.77 లక్షల కోట్లు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ తీరు ఇప్పటికీ అలాగే కొనసాగుతోంది. రాష్ట్రానికి చెందిన పార్లమెంట్ సభ్యులు మొత్తం రాష్ట్ర అప్పులపై అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. కేవలం ఆర్‌బీఐకు రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన రూ.4.42 లక్షల కోట్ల అప్పులను మాత్రమే చెప్పింది. కార్పొరేషన్లు సహా ఇతర అవసరాలకు చేసిన అప్పులను ప్రస్తావించలేదు. ప్రభుత్వం చేస్తున్న అప్పులు, భవిష్యత్తులో కట్టలేక వచ్చే తిప్పల నుంచి బయట పడేయాలని రాష్ట్ర భాజపా చేస్తోన్న ప్రయత్నాలను ఈ ప్రభుత్వం తప్పుగా చిత్రీకరించింది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆర్థిక అవకతవకలు, కార్పొరేషన్ల ద్వారా తీసుకున్న రుణాలు, ఆస్తుల తనఖా పెట్టి తెచ్చిన అప్పులు, ఇతర గ్యారంటీలను పరిగణనలోకి తీసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితిపై ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలి. గత నాలుగు సంవత్సరాలుగా చేసిన పనులకుగాను గుత్తేదారులకు చెల్లింపులు చేయలేని దయనీయ స్థితిలోకి రాష్ట్రాన్ని నెట్టారు.
ఎవరైనా ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సిన చెల్లింపులు సకాలంలో చేయకపోవడం వల్ల పెద్ద



ఎత్తున బ్యాంకుల్లో బకాయిలు పేరుకుపోతున్నాయి. రాష్ట్ర ప్రజలు అడిగేది ఒక్కటే. గత నాలుగేళ్లుగా రాష్ట్రంలో బడ్జెట్, అకౌంటింగ్ విధానం అస్తవ్యస్తంగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రం మీద ఉన్న మొత్తం అప్పు రూ.11 లక్షల కోట్లు. ఈ రుణం రాబోయే 30 సంవత్సరాల్లో తీర్చాలన్నా ఏడాదికి కనీసం రూ. 36 వేల కోట్లు అవసరమవుతుంది. ఇప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోకపోతే, భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణ మరింత కష్టంగా మారుతుంది. మరోపక్క మద్యం ద్వారా సంవత్సరానికి వచ్చే రూ.30 వేల కోట్లను రాష్ట్ర ప్రభుత్వం లెక్కలోకి రాకుండా మళ్లిస్తోంది. రాష్ట్ర ఆర్థిక అవకతవకలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి" అని కేంద్ర మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో పురంధేశ్వరి పేర్కొన్నారు.

# వైసిపి తెగులు పోవాలంటే టీడీపీ జనసేన వ్యాక్సిన్ వేయాలి.

ఆంధ్ర ప్రగతి రాజమహేంద్రవరం అక్టోబర్ 24: వైకాపా పాలనలో అన్ని వర్గాల ప్రజలు సమస్యలు ఎదుర్కొంటున్నారని, ఈ ప్రభుత్వాన్ని కచ్చితంగా ఇంటికి పంపాల్సిన అవసరం ఉందని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు.వైకాపా నేతలు అన్ని పార్టీల నాయకుల్నీ ఇబ్బంది పెడుతున్నారన్నారు. వైకాపా వ్యతిరేక ఓటు చీల్చనివ్వబోనని గతంలోనే చెప్పానని, రాష్ట్ర అభివృద్ధే జనసేన పార్టీకి ముఖ్యమని పవన్ తెలిపారు. తెదేపా-జనసేన సమన్వయ కమిటీ భేటీ ముగిసిన అనంతరం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.

" మద్యనిషేధం చేస్తామని చెప్పి వైకాపా ప్రభుత్వం విచ్చలవిడిగా అమ్ముతోంది. ఈ రాష్ట్రానికి వైకాపా అనే తెగులు పట్టుకుంది. ఆ తెగులు పోవాలంటే.. తెదేపా - జనసేన వ్యాక్సిన్ అవసరం. చంద్రబాబును అక్రమంగా అకారణంగా జైల్లో పెట్టారు. సాంకేతిక అంశాల పేరుతో బెయిల్ రాకుండా చేస్తున్నారు. చంద్రబాబుకు మద్దతిచ్చేందుకే రాజమహేంద్రవరంలో భేటీ అయ్యాం. ప్రజలకు భరోసా ఇచ్చేందుకే మేం కలిశాం. ఉమ్మడి మ్యానిఫెస్టో ఎలా ఉండాలనే దానిపై చర్చించాం. తెదేపా-జనసేన ఎలా కలిసి పని చేయాలనే దానిపై సుదీర్ఘంగా చర్చించాం. త్వరలో కనీస ఉమ్మడి ప్రణాళిక ప్రకటిస్తాం" అని పవన్ అన్నారు.

విజయదశమి రోజు తెదేపా-జనసేన సమావేశం కావడం రాష్ట్రానికి మేలు చేస్తుందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేశ్ అన్నారు. ఈ రెండు పార్టీలు కలిసి వెళ్లాలని గతంలోనే నిర్ణయం తీసుకున్నామన్నారు. "వైకాపా పాలనలో బీసీ వర్గాలను వేధిస్తున్నారు. బీసీలకు రావాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. ఎస్సీలకు రావాల్సిన 26 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. వైకాపా నేతల వేధింపులతో ముస్లిం సోదరులు ఆత్మహత్య చేసుకున్నారు" అని లోకేశ్ అన్నారు. ఉద్యోగాలు లేక యువత పక్క రాష్ట్రాలకు వెళ్లిపోతున్నారని లోకేశ్ అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని పలురకాలుగా వేధిస్తున్నారని మండిపడ్డారు. "సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రభుత్వ చేతకానితనం కనిపిస్తోంది. నాలుగేళ్లలో రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. వ్యవస్థలను మేనేజ్ చేసి ప్రతిపక్ష నేతల గొంతు నొక్కేస్తున్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే రెండు పార్టీల నేతలం భేటీ అయ్యాం" అని లోకేశ్ అన్నారు.

నవంబర్ 1న ఉమ్మడి కార్యాచరణ ప్రకటిస్తామని లోకేశ్ అన్నారు. ఓటరు జాబితాపై అక్రమాలపై క్షేత్రస్థాయిలో ఉమ్మడిగా పరిశీలిస్తామన్నారు. "వందరోజుల కార్యాచరణ ప్రకటించాం. నవంబర్ 1 నుంచి మ్యానిఫెస్టో ప్రకటించి ప్రచారం ప్రారంభిస్తాం.



ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేస్తాం. ఈ సమావేశంలో మూడు తీర్మానాలు చేశాం. చంద్రబాబు అరెస్టును నిరసిస్తూ ఒక తీర్మానం, అరాచక వైకాపా పాలన ఉంచి ప్రజలను రక్షించాలని మరొకటి, రాష్ట్రాభివృద్ధి కోసమే కలిసి పోరాటం చేయాలని మూడో తీర్మానం చేశాం" అని లోకేశ్ అన్నారు. వచ్చే ఎన్నికల తర్వాత తెదేపా-జనసేన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు

# నేడు నారా భువనేశ్వరి ఆధ్వర్యంలో నిజం గెలవాలి బస్సు యాత్ర ప్రారంభం.

25వ తేదీ ఉదయం టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారిపల్లి నుండి నిజం గెలవాలి బస్సు యాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలియజేశారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుతో తీవ్ర ఆవేదనకు గురై మరణించిన . టీడీపీ నేత చిన్న స్వామి నాయుడు కుటుంబంను నేంద్రగుంటకు వెళ్లి నారా భువనేశ్వరి పరామర్శిస్తారని, అటు తర్వాత ఐతేపల్లి మండలంలోని ఎస్సీ కాలనీలో పల్లె ప్రజలతో సహపంక్తి భోజనం చేస్తారన్నారు. అనంతరం చంద్రగిరి మండలంలోని అగరాల ప్రాంతంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో చంద్రబాబు అక్రమ అరెస్టుపై ప్రసంగిస్తారని, తర్వాత తిరుపతిలోనూ నారా భువనేశ్వరి పర్యటించనున్నట్లు ఆయన తెలిపారు.

చంద్రబాబు అక్రమ అరెస్టుపై నిరసన వ్యక్తం చేస్తున్న జనసేన-. టీడీపీ కార్యకర్తలపై పెట్టిన కేసులకు సంబంధించి ఈనెల 26వ తేదీన బాధితులను పరామర్శిస్తారని, చంద్రబాబు అక్రమ అరెస్టుపై తిరుపతిలో జరిగే బహిరంగ సభలో నారా భువనేశ్వరి మాట్లాడుతారని చెప్పారు. ఇక పుంగనూరులో . టీడీపీ కార్యకర్తలపై దుశ్చర్య దారుణమని చెప్పిన ఆయన, పుంగనూరు ఘటనపై మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. పుంగనూరు ఘటనపై చిత్తూరు జిల్లా ఎస్పీ ప్రశాంత్ రెడ్డి స్పందించిన తీరు హాస్యాస్పదంగా ఉందని, తాగేసిన మైకంలోనే వైసీపీ నేతలు . టీడీపీ కార్యకర్తలను అడ్డుకోవడం జరిగిందని, సుమోటోగా కేసు తీసుకుని విచారణ జరుపుతారని ఎస్పీ చెప్పడం దారుణంగా ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకూ వైసీపీ నేతలపై ఎన్ని కేసులు పెట్టారో, . టీడీపీ నేతలపై ఎన్ని కేసులు పెట్టారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రౌడీ షీటర్ అని చెప్పిన ఎస్పీ, బెయిల్ బుల్ కేసు పెట్టి ఎస్పీ, . టీడీపీ నేతలను ఎలా వేధింపులకు గురి చేస్తున్నారనేది చెప్పాలన్నారు. 41 నోటీసులు వైసీపీ రౌడీ షీటర్ పై ఎలా ఇస్తారని . టీడీపీ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి నిలదీశారు.

పోలీసులు మంత్రి పెద్దిరెడ్డికి కొమ్ముకాస్తున్నారనేందుకు ఇదొక ఉదాహరణ అని మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి విమర్శించారు. వైసీపీ రౌడీ షీటర్లు . టీడీపీ కార్యకర్తల చొక్కాలు విప్పిస్తే, ఎస్పీ ఇంత నిర్లక్ష్యంగా స్పందిస్తారా? అని నిలదీశారు. టిటిడి నిర్ణయాలపై ప్రజల్లో గందరగోళం నెలకొందని, ఒక్క శాతం టిటిడి నిధులను తిరుపతి అభివృద్ధికి ఖర్చు చేస్తామని టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చెప్పడంతో పాటుగా ప్రభుత్వ అనుమతి కోరుతూ లేఖ పంపిన తర్వాత అవసరం లేదని ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడం ఏంటని ఆయన ప్రశ్నించారు. టిటిడి చైర్మన్ రాష్ట్ర ప్రభుత్వం తిరుపతి అభివృద్ధికి మమ్మల్ని బూచిగా చూపి నాటకాలు ఆడుతున్నారని, టీటీడీ తిరుపతి అభివృద్ధికి ఎప్పటి నుండో నిధులు ఇస్తుందని . టీడీపీ మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి తెలియజేశారు.

తిరుపతి జిల్లాలో నిజం గెలవాలి కార్యక్రమంను నారా భువనేశ్వరి చేపట్టనున్న క్రమంలో చంద్రగిరి మండలం, అగరాల సమీపంలో భారీ బహిరంగ సభకు . టీడీపీ నేతలు ఏర్పాట్లు చకచకా చేస్తున్నారు. ఇటీవల చంద్రబాబు నాయుడు అరెస్టు వార్త విని హఠాత్తుగా మరణించిన వారి కుటుంబీకులను నారా భువనేశ్వరి ఓదార్చనున్నారు. నారా భువనేశ్వరి తలపెట్టిన నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా . టీడీపీ నాయకత్వం సన్నద్ధం అవుతుంది.

# ఈనెల 26 నుండి సామాజిక న్యాయ బస్సు యాత్ర ప్రారంభం.

ఇటీవల వైసీపీ నేతలతో చర్చించిన సీఎం.. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో వైసీపీ సామాజిక న్యాయ యాత్ర కు సంబంధించిన షెడ్యూల్ ను పార్టీ అధిష్టానం ఫిక్స్ చేసింది. ఈ నెల 26 నుంచి నవంబర్ 9 వరకు మొదటి విడత బస్సుయాత్ర జరిగేలా వైసీపీ నాయకత్వం నిర్ణయం తీసుకుంది. ఆదివారాలు మినహా మిగిలిన ఆరు రోజులు యాత్ర కొనసాగనుంది. ఉత్తరాంధ్రలో ఇచ్ఛాపురం, దక్షిణ కోస్తాలో తెనాలి, రాయలసీమలో శింగనమల నుంచి ఈ యాత్ర ప్రారంభం కానుంది.

బస్సు యాత్ర షెడ్యూల్

అక్టోబర్ 26 - ఇచ్ఛాపురం, తెనాలి, శింగనమల

అక్టోబర్ 27- గజపతినగరం, నరసాపురం, తిరుపతి

అక్టోబర్ 28 - భీమిలి, చీరాల, పొద్దుటూరు

అక్టోబర్ 30 - పాడేరు, దెందులూరు, ఉదయగిరి

అక్టోబర్ 31 - ఆముదాలవలస, నందిగామ, ఆదోని

నవంబర్ 1 - పార్వతీపురం, కొత్తపేట, కనిగిరి

నవంబర్ 2 - మాడుగుల, అవనిగడ్డ, చిత్తూరు

నవంబర్ 3 %- నరసన్నపేట, కాకినాడ రూరల్, శ్రీకాళహస్తి

నవంబర్ 4 - శృంగవరపుకోట, గుంటూరు ఈస్ట్, ధర్మవరం

నవంబర్ 6 - గాజువాక, రాజమండ్రి రూరల్, మార్కాపురం

నవంబర్ 7 - రాజాం, వినుకొండ, ఆళ్లగడ్డ

నవంబర్ 8 - సాలూరు, పాలకొల్లు, నెల్లూరు రూరల్

నవంబర్ 9 - అనకాపల్లి, పామర్రు, తంబళ్లపల్లె

ఇలా రాష్ట్రవ్యాప్తంగా 3 ప్రాంతాల్లో ప్రతిరోజూ యాత్ర ఉంటుంది. మొత్తంగా డిసెంబర్ 31 వరకూ 60 రోజుల పాటు సభలు జరుగుతాయి. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఈ యాత్రను నిర్వహించనున్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ నాయకులు ఈ యాత్రలో పాల్గొంటారు. వైసీపీ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు వివరించడమే ఈ యాత్ర ఉద్దేశం. ఎమ్మెల్యేలు, స్థానిక సమన్వయకర్తలు ఈ బస్సు యాత్రకు అధ్యక్షత వహిస్తారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, తలశిల రఘురాంలకు సీఎం జగన్ సమన్వయ బాధ్యతలను అప్పగించారు.

# నిజం గెలిస్తే చంద్రబాబు జీవితకాలం జైల్లో ఉంటారు . -మంత్రి రోజా

నారా భువనేశ్వరి నిజం గెలవాలి అని గట్టిగా వేంకటేశ్వరస్వామి దగ్గర పూజలు చేసినట్లు ఉన్నారనీ, మేము కూడా నిజం గెలవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని ఆమె చెప్పారు. నిజంగా భువనేశ్వరికి నిజం గెలవాలని ఉంటే, సిబిఐ ఎంక్వైరీ వెయ్యాలని కోరాలనీ, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంపై %జది×% ఎంక్వైరీ వేయించుకుంటే నిజం తప్పకుండా గెలుస్తుందన్నారు.

ఇన్నర్ రింగ్ రోడ్డు అలైన్మెంట్ పై నిజం గెలవాలని సీబీఐ ఎంక్వైరీ వేసుకుంటే హెరిటేజ్‌లో ఎవరెవరు ఉన్నారో అందరూ బయట పడతారనీ, పవన్, లోకేష్‌ను చూస్తే, పాడుతా తీయగా సెలక్షన్‌కి ఇటు ఒక బ్యాచ్, అటు ఒక బ్యాచ్ కూర్చుని సెలక్ట్ చేసినట్లు ఉందనీ, అర సున్న, అర సున్న కూర్చుని, లోపన ఉన్న గుండు సున్న కోసం పార్టీ దిశానిర్దేశం చేయడం చూసి ప్రజలు ఫన్నీగా ఉందని అంటున్నారని ఎద్దేవా చేశారు.

వై ఏపీ నీడ్స్ చంద్రబాబు, వై ఏపీ నీడ్స్ పవన్ అని ప్రజల ముందుకు వెళ్ళే దమ్ము ఉందా అని ప్రశ్నించిన రోజా.. యువగళం చేయలేక నారా లోకేష్ మంగళం పాడితే, ఫ్యాషన్ షోకు వెళు _న్నట్లుగా నారా భువనేశ్వరి నిజం గెలవాలి అంటూ బస్సు యాత్ర చేస్తున్నారనీ సెటైర్ వేశారు రోజా.

శ్రీవారిని దర్శించుకున్న భువనేశ్వరి:

తిరుపతి జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు భార్య భువనేశ్వరి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం ఉదయం వైకుంఠం-1 క్యూ కాంప్లెక్స్ గుండా ఆలయ ప్రవేశం చేసిన ఆమెకు టీటీడీ ఈవో ఏ వీ ధర్మారెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం తర్వాత ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు ఇచ్చారు.

చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిజం గెలివాలి కార్యక్రమాన్ని, భువనేశ్వరి.. నారావారిపల్లె నుంచి బస్సు యాత్ర రూపంలో ప్రారంభించనున్నారు. ముందుగా, చంద్రబాబు నాయుడు అరెస్టును జీర్ణించుకోలేక ప్రాణాలు విడిచిన టీడీపీ అభిమానుల కుటుంబాలను ఆమె పరామర్శిస్తారు. అనంతరం చంద్రగిరి మండలంలో బహిరంగ సభలో ఆమె పాల్గొని నిజం గెలవాలి బస్సు యాత్ర కార్యక్రమాన్ని భువనేశ్వరి చేపడతారు.

# కొత్తూరు సుబ్బరాయు ని సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసిన పాణ్యం సీఐ దంపతులు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం అక్టోబర్ 24:



ప్రముఖ శైవ క్షేత్రమైన పాణ్యం మండలం ఎస్ కొత్తూరు గ్రామంలో స్వయంభుగా వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని పాణ్యం సీఐ వెంకటేశ్వరావు వారి సతీమణి గాయత్రి లు కుటుంబ సమేతంగా మంగళవారం నాడు స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన వీరయ్య స్వామి, నారాయణస్వామి, సురేష్ శర్మలు ఆలయ మర్యాదలతో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి అభిషేకం అర్చనలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అంతరం ఆశీర్వాదం మండపం నందు సిఐ వెంకటేశ్వరరావు దంపతులకు శేష వస్త్రంతో ఘనంగా సన్మానించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# ఐక్యరాజ్యసమితి దినోత్సవం కి పేదలకు చీరలు పంపిణీ చేసిన మదర్ సర్వీస్ సొసైటీ.

ఆంధ్ర ప్రగతి విస్సన్నపేట అక్టోబర్ 24:







ఐక్యరాజ్యసమితి దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం ఎన్టీఆర్ జిల్లా విస్సన్నపేట మండలం వేమురెడ్డి పల్లి గ్రామంలో మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సంస్థ అధ్యక్షులు మల్లాది ప్రసాదరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వేమిరెడ్డిపల్లి గ్రామంలోని నిరుపేదలైన వృద్ధులు, వితంతువులుకు 60 మందికి రాయల సుధీర్ బాబు సహకారంతో చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శవల దేవదత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవదత్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి దినోత్సవం జరుపుకునే క్రమంలో నిరుపేదలకు తమ వంతు సమాజ సేవ చేయాలనే లక్ష్యంతో 60 మంది పేదలైన వృద్ధులు,వితంతువులకు వస్త్ర దానం చేసిన మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ కార్యక్రమాలు చాలా అభినందనీయమని ప్రశంసించారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు బొడ్డపాటి దాస్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి స్థాపనకై ఏర్పడిన ఐక్యరాజ్యసమితి యొక్క దినోత్సవం మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో ఇంత ఘనంగా జరపటం అభినందనీయమని ఆయన అన్నారు. సమాజ సేవ కార్యక్రమాలతో పాటు ఎంతో బాధ్యతగా ప్రపంచ దేశాలు సోదరభావం కలిగి ఉండేందుకై ఏర్పడిన ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని మదర్ సర్వీస్ సొసైటీ సేవ సంస్థ నిర్వహించడం భవిష్యత్ తరాలకు ఆదర్శనీయమని సంస్థ అధ్యక్షులు మల్లాది ప్రసాదరావు ను మరియు సంస్థ సభ్యులను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు.మదర్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు మల్లాది ప్రసాదరావు మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి దినోత్సవం 2023 థీమ్ "అందరికీ సమానత్వం, స్వేచ్ఛ మరియు న్యాయం" అనే విస్తృతమైన లక్ష్యంతో మానవ హక్కుల అవగాహన కల్పిస్తూ సమాజ సేవతో పాటు ప్రపంచ శాంతి స్థాపనకై నిరంతరం కృషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త కలపల సురేష్ బాబు, రాయల సుధీర్ బాబు, పెదబాబు, సంస్థ గౌరవ అధ్యక్షులు మోదుగు మోహన్ రావు, ఉపాధ్యక్షులు విద్యాదరావు, సభ్యులు ప్రేమ్ బాబు రవికుమార్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 18 వ వార్డులో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ.




ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 24:

నంద్యాల పట్టణంలో ప్రతి రోజు ఆయా వార్డులలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నది, అలాగే వార్డులలో భూమి పూజ కార్యక్రమాలు చేపడుతున్నారు. అభివృద్ధిలో భాగంగా నంద్యాల పట్టణంలో 18వ వార్డులో కౌన్సిలర్ దేశం సులోచన, వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 73లక్షల 30వేల రూపాయల వ్యవయంతో నిర్మించిన 3 సీసీ రోడ్లను ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్రెడ్డి, ఎంపీ పోచాబ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభించారు. ఎన్జీఓ కాలనీ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి పనులను చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ, కౌన్సిలర్, వైఎస్సార్సీపీ నాయకులు దేశం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ....నంద్యాల పట్టణంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఎన్జీఓ కాలనీపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మరింత అభివృద్ధి చేపట్టేందుకు నిధుల మంజూరుకు చర్యలు చేపడతామని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే పార్క్ అభివృద్ధికి మరింత చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి అంటే జగన్మోహన్రెడ్డి అని అలాగే నంద్యాల నియోజకవర్గంలో అభివృద్ధి అంటే శిల్పాకుటుంబంతోనే సాధ్యం అవుతుందని ఎమ్మెల్సీ పేర్కొన్నారు. ప్రత్యేకంగా ఎన్జీఓ కాలనీ ప్రజల తరుపున ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్సీపీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

# 50 యేళ్లుగా వీరారెడ్డిపల్లెలో దసరా ఉత్సవాలు...

**భక్తిశ్రద్ధలు, సాంప్రదాయ ఆచారాలను పాటిస్తూ దసరా పండగను జరుపుకోవడం సంతోషదాయకం**

**ఐక్యమత్యంతో క్రీడల పోటీలు నిర్వహణ. - గ్రామస్తులను అభినందించిన గోగిశెట్టి నరసింహారావు.**

**అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేసిన గోగిశెట్టి.**

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల, అక్టోబర్ 24:
మండల పరిధిలోని వీరారెడ్డిపల్లె గ్రామంలో గత 50 సంవత్సరాల నుంచి దసరా ఉత్సవాలను గ్రామస్తులు, గ్రామపెద్దల సహకారంతో భక్తిశ్రద్ధలు, సాంప్రదాయబద్ధంగా నిర్వహించుకోవడం సంతోషకరమని టీడీపీ నాయకులు డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గ ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. వీరారెడ్డిపల్లెలో గ్రామపెద్దలు వజ్రాల రామిరెడ్డి వజ్రాల మహేష్ రెడ్డి, వజ్రాల బ్రహ్మారెడ్డి,ఉల్లి వెంకట సుబ్బయ్య, మహిళలు కూడా భక్తిశ్రద్ధలతో విజయదశమి శరన్నవ రాత్రోత్సవాలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పలువిధానలైన ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు, కబడ్డీ తదితర పోటీలను ఎంతో ఉత్సాహంగా ప్రోత్సాహకంగా చేపట్టడం హర్షించదగ్గ విషయమన్నారు. ప్రతియేటా ఇలానే నిర్వహించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఐక్యమత్యం, పట్టుదలతో సాంప్రదాయాలకు వన్నెతెచ్చిన ప్రతిక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి ఆశీస్సులు ప్రతిఒక్కరికీ ఉండాలని ఆయన ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో భీమవరపు చంద్రశేఖర్ రెడ్డి, జి రెడ్డి సత్యనారాయణ రెడ్డి,



బాలయ్య, కొండ రత్నారెడ్డి, ఇతర గ్రామ ప్రజలు, గోగిశెట్టి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## కనీసం వారబందీగా నైనా

# నీళ్లు వదలండి.

**- నీళ్ళ కోసం ఎదురు చూస్తున్న ఆర్డియస్ ఆయు కట్టు రైతులు.**

**-పట్టించుకోని ప్రజాప్రతినిధులు, అధికారులు. -ఎండు తున్న పంటలు.**

ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్ 24:
ఆలస్యంగా నైరుతి రుతుపవనాలు.. అతి తక్కువ వర్షపాతం.. రైతులకు తప్పని కష్టాలు.. నీటి తడులకోసం ఆశగా ఎదురుచూస్తున్న ఆర్డియస్ ఆయుకట్టు రైతులు. ఎగువ ప్రాంతంలో కురిసిన వర్షాలకు తుంగభద్ర డ్యామ్ లో 90 టీఎంసీలకు చేరిన నీళ్లు తర్వాత మళ్లీ తిరిగి ఆ స్థాయిని చేరుకోలేక పోవడానికి గల కారణం మళ్ళీ ఎగువ ప్రాంతంలో వర్షాలు కురువకపోవడం, పరిస్థితుల ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని ఎట్టకేలకు జల వనరుల శాఖ మంత్రి స్పందించి తుంగభద్ర డ్యామ్ నుంచి మన వాటాలో ఒక టీఎంసీ నీటిని ఆర్డీఎస్ ఆయకట్టు కు నీళ్లు వదలడానికి ఇండెంట్ పెట్టడం జరిగినది. అక్టోబర్ 16 నుండి మొదలైన మన ఇండెంట్ 25 వరకు కొనసాగుతుందనీ సమాచారం. దీనితో ఆర్డీయస్ ఆయకట్టుకు నీటి విడుదల కొనసాగడం ప్రారంభమైనది. ఆర్డీఎస్ ఆయకట్టు కాలువకు నీటి విడుదల కొనసాగి దాదాపు 5 రోజులు కావస్తున్న కనీసం డిస్ట్రిబ్యూటరీ 30 వరకు కూడా నీళ్లు చేరుకోకపోవడం ఆయకట్టు రైతుల దురదృష్టకరం.. సాగుచేసిన పంటలకు సకాలంలో వర్షాలు లేక, పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో పంట పైర్లు వాడు ముఖం వేస్తున్న తరుణంలో.. ఆర్డీయస్ కు నీటి విడుదల అన్న వార్త విన్న ఆయు కట్టు రైతులు హర్షం వ్యక్తం చేశారు. కానీ నేటికీ కనీసం డిస్ట్రిబ్యూటరీ 25 వరకు కూడా నీళ్లు రాకపోవడంతో రైతుల ఆశలు ఆడి ఆశలు అవుతున్నాయి. కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా రాని దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయనీ ఆయకట్టు రైతులు ఆవేదన చెందుతున్నారు. పశువులకు తాగునీళ్ల కూడా లేక జీవుల అల్లాడుతున్నాయని రైతులు వాపోతున్నారు. వేసిన పంటలకు కనీసం వారబందీగా నైనా నీటి తడులను అందించాలని ప్రజా ప్రతినిధులను, నీటి ఇరిగేషన్ అధికారులను ఆర్డీయస్ ఆయకట్టు రైతులు కోరుతున్నారు.

# శిరివెళ్ల లో కొనసాగుతున్న అభివృద్ధి పనులు.

**ఎమ్మెల్యే సహకారం - మౌలిక వసతులకు ప్రాధాన్యం. -5వ వార్డు అభివృద్ధిలో మంగలి బాల వెంకట రమణ నిరంతర కృషి.**

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 24:
మండల కేంద్రము లోని 5 వ వార్డు అభివృద్ధిలో మంగళి బాల వెంకట రమణ పాత్ర వార్డు ప్రజల హృదయాలలో చెరిగిపోని అభిమానాన్ని సొంతం చేసుకున్నారు.

సుమారు 25 సంవత్సరాలుగా వార్డు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఎటువంటి సమస్యలు వచ్చినా సత్వర పరిష్కారానికి చొరవ తీసుకుని వార్డు ప్రజలకు అండ దండ గా నిలుస్తున్నాడు అని వార్డు ప్రజలు పేర్కొంటున్నారు. ప్రజా ప్రతినిధులు,నాయలు బాసాపురం అబ్దుల్ సలాం, మాజీ జెడ్పీటీసీ నాయక్ ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం,జెడ్పీటీసీ నాయక్ దిల్షాధ్ ముజఫర్ హుస్సేన్ సర్పంచ్ సాలామ్మ చంద్ర వైస్ ప్రెసిడెంట్ ఇంతియాజ్ మరియు అధికారుల సహకారంతో ప్రజల నుండి వచ్చిన మౌలిక సదుపాయాల కల్పనకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ వస్తున్నారు. ఎంబివి రమణ మంగలి పేట, వడ్లపేట,మరియు మందుల పేటలను కలుపుతూ నూతన మంచినీటి పైపులైన్ నిర్మాణం పూర్తి, చేశారు. మరియు ప్రధాన సమస్య గా ఉన్నటువంటి వడ్లపేట నుండి తెలుగు పేట వరకు కొత్త సిసి డ్రైన్ నిర్మాణం పూర్తి చేశారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం చేసేందుకు సన్నాహ్నే చేస్తున్నారు. మంగలిపేట నందు ఒక సీసీ రోడ్డు కు ఇరువైపులా ఆధునిక సిసి డ్రైన్ పూర్తి చేసి మురికవాడ నిర్మూలనకు ప్రత్యేకముగా కృషి చేశారు, ఇంకా మంగలి పేటలో 30 మీటర్లు సీసీ రోడ్డు నిర్మాణ దశలో ఉన్నట్లు కాలని ప్రజలు పేర్కొన్నారు.

5 వ వార్డుల్లో శివాలయం వెనుక మంగలి పేటలో గౌరవ ఎమ్మెల్యే గంగుల నాని సహకారంతో మంచినీటి బోర్ వేయించి మోటార్ ఏర్పాటు చేసి నీటి కస్తాలకు శాశ్వత పరిష్కారం చూపారు. 5 వ వార్డులోని ఒక బోరుకు స్మాల్ స్తోరేజి ట్యాంకి నిర్మాణ దశలో ఉన్నట్లు యంబివి రమణ తెలిపారు. శివాల వెనుక ఉన్నటువంటి బోరుకు మినీ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు ప్రతిపాదనలు పంపామన్నారు.

శివాలయం వెనుక సిసి రోడ్డు తో పాటు వాటర్ పైప్ లైన్ వేయాలని గౌరవ ఎమ్మెల్యే ని కోరడం జరిగిందని మంగళి బాల వేంకట రమణ తెలియజేశారు.

ప్రభుత్వ కార్యాలయాలలో గాని ఇతర ప్రజా అవసర పనులు తన వార్డులోని ప్రజలకు దగ్గరుండి చేపిస్తూ వార్డు ప్రజల మన్ననలు పొందారు.ఎంబీవీ రమణ విద్యా వంతుడు పలు ప్రభుత్వ పథకాల పట్ల అవగాహన కలిగి ఉండి అర్హులైన ప్రజలకు లబ్ది చేకూర్చేందుకు తన వంతు కృషి చేస్తూ వస్తున్నారు.

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో స్టానిక ఎమ్మెల్యే గంగుల భిజెంధ్రా రెడ్డి గారు మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు నాయకుల సహకారంతో తన 5 వ



వార్ధులోని ప్రతి గడపకు జగనన్న నవరత్నాలు అందిస్తూ కుల మత వర్గ పార్టీలకు అతీతంగా ప్రజల అభిమానాన్ని చూరగొన్న యువ నాయకుడుగా మంగళి బాల వెంకట రమణ మంచి పేరు సంపాదించుకోవడం గమనార్హం.

## నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న

# వెటర్నరీ డాక్టర్లు..!

ఆంధ్ర ప్రగతి బానేనపల్లి అక్టోబర్ 24:
బనగానపల్లెలో ఉన్నటువంటి పశుసంవర్ధక శాఖ వెటర్నరీ డాక్టర్స్ నిర్లక్ష్యం వల్ల అవగాహన లోపం వల్ల బుధవారం బనగానపల్లెలో ఉన్నటువంటి అన్ని గ్రామాల్లో రైతులు తమ పెంచుకున్న కాడెద్దులు ఆవులు బర్రెలు చనిపోయి తీవ్రంగా నష్టపోతున్నారు. అసలే వర్షాలు లేక పంటలు లేక పశువులకు మేపులు లేక తీవ్ర అవస్థలో ఉన్న రైతులు పాడి పశువులు చనిపోవడంతో తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. దేశానికి వెన్నుముక అని చెప్పి పాలకులు చెబుతుంటే అధికారులు మాత్రం మా జీతాలు మాకు వస్తే చాలు మా కుటుంబాలు బాగుంటే చాలు అనే చందంగా బనగానపల్లి నియోజకవర్గంలో ఉన్నటువంటి అధికారులు ఇలా వ్యవహరిస్తున్నారు. ఈ దుస్థితి రైతులకు రాకూడదని భారత కమ్యూనిస్టు పార్టీగా కోరుకుంటున్నాం నియోజకవర్గ పాలకులు ఎన్ని ఆదేశాలు ఇచ్చినా ఆయా అధికారులు నిద్ర మత్తులో ఉండి గ్రామాలను మర్చిపోతున్నారు. ఇవాళ బనగానపల్లె నియోజకవర్గం మీరాపురం పంచాయతీలో ఉన్న కటికవానికుంట ఫతేనగర్ గ్రామాల్లో ఉన్న రైతుల పశువులు సేద్యపు ఎద్దులు పదుల సంఖ్యలో మరణించాయి రైతు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. కావున జిల్లా అధికారులు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఈ విషయంపై చర్చించి చర్యలు తీసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీగా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం.



# గురజాల మండలంలో వైసీపీ కార్యకర్త దారుణ హత్య.

ఆంధ్ర ప్రగతి పల్నాడు జిల్లా అక్టోబర్ 24:.
వైయస్సార్ పార్టీ చెందిన కునిరెడ్డి కృష్ణారెడ్డి కార్యకర్త పై ప్రత్యర్థులు వేట కొడవళ్ళుతో దారుణ హత్య. మృతుడు పులిపాడు గ్రామంలో ప్రభుత్వ వైన్ షాపు సూపర్వైజర్. వైన్ షాప్ విధులు ముగించుకుని ఇంటికి వెళుతున్న సమయంలో సంగమేశ్వరం వద్ద కృష్ణారెడ్డి పై ప్రత్యర్థులు సుమారు ఐదుగురు వ్యక్తులు కళ్ళల్లో కారం చల్లి వేట కొడవళ్ల,గొడ్డలతో అతి దారుణంగా హత్య చేసినట్టుగా స్థానికులు తెలిపారు. జంగమహేశ్వర గ్రామంలో వైసిపి కార్యక్రమాల్లో చురుకురా పాల్గొనే కార్యకర్త. ఈ హత్య రాజకీయ కోణమా ఇంకా ఇతరమైన కారణాల అనే అంశంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గురజాల మండలంలో ఫ్యాక్షన్ గ్రామమైన జంగమహేశ్వరం గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ పికెటింగ్ ఏర్పాటు చేశారు.



## ఆటల పోటీల లో గెలపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు.

**-ఆటలు మానసి ఉత్సాహానిస్తాయి.**
**-గెలుపొందిన వారికి బహుమతులను అందజేసిన డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు.**
**క్రీడల్లో రాణించి వారికి తనవంతుగా సహాయ సహకారం అందిస్తా.**

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల, అక్టోబర్ 24:
దసరా ఉత్సవాల సందర్భంగా శిరివెళ్ల మండల పరిధిలోని వీరారెడ్డి పల్లె గ్రామంలో మహిళలకు ముగ్గుల పోటీలు, క్రికెట్ పోటీలు, కబడ్డి ఇతర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ ఆటల్లో గెలుపొందిన వారికి బహుమతులను టీడిపి నాయకులు, డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు చేతులమీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటలు మానసికోలాస్సానిస్తాయన్నారు. ఆటలు ఆడడం వల్ల మానసికంగా, శారీరకంగా ధృడత్వం అలవడుతుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. గెలుపు, ఓటములను సమానంగా తీసుకోవాలన్నారు. క్రీడల్లో రాణించి యువతకు తనవంతుగా సహాయ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వజ్రాల రామిరెడ్డి, ఉల్లి వెంకట సుబ్బయ్య, వజ్రాల మహేష్ రెడ్డి, భీమవరపు శేఖర్ రెడ్డి, వజ్రాల బ్రహ్మ రెడ్డి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## అంతిమ విజయం మంచినే వరిస్తుంది.

**- డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు.**

ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల అక్టోబర్ 24:
చెడుపై మంచి, దుష్టశక్తుల మీద దైవశక్తులు సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగని టిడిపి నాయకులు డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు పేర్కొన్నారు. చెడు ఎంత దుర్మార్గమైనదైనా అంతిమ విజయం మంచినే వరిస్తుందన్న సందేశాన్ని ఈ పండుగ తెలియజేస్తుందన్నారు. ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, ఆ కనకదుర్గమ్మ వారి దీవెనలు, ఆశీస్సులు ఉండాలని డాక్టర్ గోగిశెట్టి నరసింహారావు ఆకాంక్షించారు.



## పేద ఆర్య వైశ్య మహిళ వివాహానికి ఆర్థిక సాయం

కావలి,
కావలి పట్టణంలోని ఏవీఎస్ కళ్యాణమండపం నందు ఈరోజు ఉదయం 9 గంటలకు కావలి పట్టణానికి చెందిన పేద ఆర్యవైశ్యుడు పొన్నూరు శేషగిరి కుమార్తె లక్ష్మిఅనూష వివాహము ఈరోజు రాత్రి పామూరులో జరుగుతుంది. వివాహ ఖర్చుల నిమిత్తం కొంతమంది ఆర్యవైశ్య ప్రముఖులు పెండ్లి కుమార్తె తల్లిదండ్రులకు 25 వేల రూపాయలు అందించడం జరిగినది,పై కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు అమర వేదగిరి సుబ్బరాయుడు గుప్త తో పాటుగాతిరివిది ప్రసాద్. కనుమల్లపూడి నారాయణ. మామిడి రామకృష్ణ. చీదెల కిషోర్ గుప్తా పాదర్తి నాగరాజు. పొన్నూరు శ్రీనివాసులు,పబ్బతివెంకట సత్యనారాయణ, గాదంశెట్టి మధుసూదన్ రావు, నల్లూరు రమేష్ . పెట్టగానీరమేష్ బాబు ,ఓరుగంటి రామకృష్ణ ఓరుగంటి సురేష్ బాబు. దంతంశెట్టి సుబ్రహ్మణ్యం, ఏల్చూరి వెంకట రవి కుమార్, గొల్ల వెంకట సుధాకర్, మరియు సహకరించిన వెలుగూరి వెంకట ఈశ్వర్ నవీన్ కుమార్,గుంట్ల చంగల్ రావు, సహాయం చేసిన మంచి మనసున్న ఆర్య వైశ్యులు అందరికీ ధన్య వాదాలు తెలిపారు.

# సైనికునికి బాపట్ల జిల్లా మాజీసైనికుల అశ్రుత నివాళులు.

ఆంధ్ర ప్రగతి బాపట్ల అక్టోబర్ 24:
బాపట్ల జిల్లా, పిట్లవాని పాలెం మండలం (జిల్లా మాజీసైనికుల సంఘం). సైనికునికి బాపట్ల జిల్లా మాజీసైనికులు అశ్రుత నివాళులు అర్పించారు. పిట్లవాని పాలెం మండలం, గోకరాజు పాలెం గ్రామం నివాసి పులుగు ఉమా మహేశ్వర రెడ్డి వయస్సు 39 సం లు ఆర్మీ లో సిగ్నల్స్ కోర్ నందు పనిచేస్తున్నారు. ఆయనకు భార్య ఇద్దరు పిల్లలు తల్లి తండ్రులు తమ్ముడు చెల్లెలు ఉన్నారు. ఉద్యోగరీత్యా పూనా లో ఉండగా జమ్మూ పోస్టింగ్ వచ్చినందున పిల్లల చదువు నిమిత్తం భార్య పిల్లలను పూనా లో సెపరేట్ ఫామిలీ నివాసంలో ఉంచి జమ్మూ వెళ్లారు. తండ్రి అనార్యంతో తాడేపల్లి లో మణిపాల్ ఆసుపత్రిలో వైద్యం పొందుతున్నారు. తల్లికి ఎడమ చేయి విరిగి కట్లు వేయించుకొని ఉన్నందున తల్లితండ్రులను పలకరించుటకు భార్యాపిల్లలతో గోకరాజు పాలెం రావటానికి ఉమామహేశ్వర రెడ్డి సెలవులు తీసుకొని 21 వ తేదీ న పూనా చేరుకున్నారు.
అనుకోనివిధంగా గుండెపోటు తో 22 వ తేదీన తెల్లవారుజామున ఇంట్లో తుది శ్వాస విడిచారు. జమ్ము నుండి సుబేదార్ భోస్లే, హవిల్దార్ శైలేందర్ యాదవ్, సిగ్నల్ మాన్ రాజశేఖర్ అను ఆర్మీ బృందం పూనా చేరుకొని రెడ్డి భౌతిక కాయాన్ని 24 వ తేదీన గోకరాజుపాలెం కి తరలించగా ముందుగానే చేరుకున్న బంధువులు స్నేహితుల కన్నీటి రోదనలు అందరి హృదయాలను కదిలించాయి. ఆరంభం నుండి చివరి వరకు జమ్మూ నుండి బయలుదేరిన బృందంతో రాష్ట్ర త్రివిధ దళ మాజీసైనికులు కమిటీ చైర్మన్ మరియు బాపట్ల జిల్లా మాజీసైనికులు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస వర ప్రసాద్ విషయాలు తెలుసుకుంటూ జిల్లా మాజీసైనికులు సంక్షేమ అధికారి కి రాష్ట్ర మాజీసైనికులు సంక్షేమ సంచాలకుల వారికి వివరాలు తెలియచేస్తూ రాష్ట్ర ముఖ్య కార్యదర్శి షేక్ కాలేషా బాపట్ల జిల్లా మాజీసైనికులు సంఘం ఉపాధ్యక్షులు ఖాదర్ మస్తాన్ సభ్యులు కాటి ఆదాం ఐటి ఇంచార్జి రెడ్డి ప్రశాంత్ కుమార్ బృందంతో మృతుని ఇంటికి చేరుకొని అయన భౌతిక కాయానికి స్మశాన వాటిక యందు ఘన నివాలులర్పించారు. వేగేసిన నరేంద్ర వర్మ మృతునికి స్మశాన వాటిక యందు సంతాప నివాళు లర్పించారు. సేవలోవున్న అనేక మంది సైనికులు



మరియు అనేక ప్రాంతాలనుండి వచ్చిన మాజీసైనికులు మరియు బంధువులు మృతునికి అశ్రుత నివాళులర్పించారు. అనంతరం వర ప్రసాద్ మరియు కమిటీ సభ్యులు మృతుని గృహానికి చేరుకొని అయన తల్లి తండ్రులను, భార్య పిల్లలను బంధువులను పరామర్శించి ఓదార్చి వారి సమస్యలలో మాజీసైనికులు కమిటీ వారు తోడుగావుంటారని ధైర్యపరచారు.

# లింగాపురంలో కోతుల బారి నుండి విముక్తి.

**- సహకారం అందించిన లింగాపురం గ్రామ ప్రజలు గ్రామ కమిటీ.**

ఆంధ్ర ప్రగతి బండి ఆత్మకూరు అక్టోబర్ 24:
మండల పరిధిలోని ఈ లింగాపురం గ్రామంలో కొన్ని నెలలుగా కోతుల బారి నుండి గ్రామ ప్రజలు నాన్న అవస్థలు పడేవారు. ఇంటి తలుపు తెరిచారు అంటే చాలు వానర్ల గుంపు ఇళ్లలోకి వెళ్లి ఇల్లంతా గుల్ల చేసేవి. అంతేకాకుండా చిన్నపిల్లలు కూడా పూతల బారి నుండి నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ విషయాన్ని గమనించిన గ్రామ పెద్దలు ఇల్లూరు వెంకటేశ్వర రెడ్డి ఇస్మాయిల్ నంద్యాల సుధాకర్ రెడ్డి చాకలి యోగయ్య లు ముందుకొచ్చి కోతుల బారి నుండి గ్రామ ప్రజలను రక్షించాలని గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ పంచాయతీలో నిధులు



లేకపోవడంతో ఏమేమి చేయలేమని చేతులెత్తేయడంతో లింగాపురం గ్రామ కమిటీ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామంలో ఉన్న ఇంటింటికి వెళ్లి మేము నిధులు సేకరిస్తామని ఏదైనా అవసరపడితే గ్రామ కమిటీ ఆదుకోవాలని తెలిపారు. అందుకు సమ్మతించిన గ్రామ కమిటీ మా వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. దీనితో వారు గ్రామమంతా తిరిగి దాదాపు 70% నిధులను వసూలు చేశారు. మిగిలిన 30 శాతం నిధులను గ్రామ కమిటీ వారు సహకరించడంతో గ్రామంలో ఉన్న కోతులు అన్నింటిని నెల్లూరుకు చెందిన కొంతమందితో కోతులు పట్టించడంతో లింగాపురం గ్రామ ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఇందుకు సహకరించిన గ్రామ కమిటీ పెద్దలను గ్రామ పెద్దలు వెంకటేశ్వర రెడ్డి ఇస్మాయిల్ చాకలియోగయ్య నంద్యాల సుధాకర్ రెడ్డి లను గ్రామ ప్రజలు అభినందించారు. ఈ ఆపద నుండి ముక్తి కలిగించిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 24:
మహానంది దేవస్థానం లో పనిచేస్తున్న డిపి శివకుమార్ మంగళవారం అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందారు. దహన సంస్కారాలకు గాను మహానంది దేవస్థానం తరపున 15వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్



రెడ్డి పేర్కొన్నారు. మృతుడి కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకుంటామని తెలిపారు. మృతుడి కుటుంబానికి ఆలయ సూపర్డెంట్ వెంకటేశ్వర్లు పాలకమండలి సభ్యులు మల్లికార్జున శెట్టి ఆలయ ఉద్యోగులు నాగభూషణం రాజు మరియు రిటైర్డ్ ఉద్యోగులు పలువురు మృతదేహానికి నివాళులర్పించి తమ ప్రగాఢ సానుభూతిని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని పేర్కొన్నారు.

# ప్రవర్తనలో మార్పు రాకపోతే శిక్ష తప్పదు.

**సమాజంలో అసాంఘిక కార్యాకలాపాలకు పాల్పడుతూ ,నేరప్రవృత్తి గల వారు తస్మాత్ జాగ్రత.**

**-12 కేసులలో నేరం నిరూపణ అయ్యి శిక్ష అనుభవించిన వ్యక్తిపై పిడి యాక్ట్ నమోదు**

**- కడప జైలుకు తరలింపు. ప్రవర్తనలో మార్పు రాకపోతే శిక్ష తప్పదు. నంద్యాల జిల్లా ఎస్పి కె రఘువీర్ రెడ్డి .**

ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ అక్టోబర్ 24:
నంద్యాల పట్టణ ప్రాంతములో నిరంతరము " గూండా" మరియు బూట్ లెగ్గర్ కార్యకలాపాలకు మరియు ఇతర ప్రాపర్టీ కేసులకు సంబంధించి క్రిమినల్ నేరాలకు పాలపడుతున్నారని, సమాజంలోని ప్రజలకు ప్రమాదకరముగా మారుతున్నారు అని, ఒక్కరినీ (01) పీడీ యాక్ట్ క్రింద నిర్బంధము ..
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి,
పేరు వివరాలు
1). నల్లబోతుల నాగప్పఏరాజు ఏశివారెడ్డి , వయసు 46 సం,,లు, తండ్రి ఆంజనేయులు, కులం:- ఏరుకలి, స్వగ్రామం బుచ్చమ్మ తోట గ్రామం, మహానంది మండలం.

నంద్యాల జిల్లా అనునతడు గత కొన్ని సంవత్సరాలుగా ఉమ్మడి కర్నూల్ జిల్లా, అనంతపురం, కడప మరియు ప్రకాశం జిల్లాలతో పాటు కర్ణాటక రాష్ట్రం లో కూడా దాదాపు 100 కి పైగా ఇండ్లలో లో దొంగతనాలు 30 గుడిలలో దొంగతనాలు కి పాల్పడి... మరియు ఇటీవలే 12 కేసులలో నేరం నిరూపణ అయ్యి శిక్ష అనుభవించి జైలు నుండి బయటికి వచ్చాడు. జైలు నుండి బయటికి వచ్చిన వెంటనే అతని లో ఎలాంటి మార్పు రాకపోగా గత 2 నెలల క్రితం వరుసగా శిరివెళ్ళ మండలం లోని వెంకటాపురం గ్రామంలోనీ శివాలయం లో , మహాదేవపురం గ్రామ పరిధిలోనీ సర్వలక్ష్మీ నరసింహ దేవాలయం లోని ఉండి లను మరియు నంద్యాల తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలో దేవాలయం లో కూడా దొంగతనాలు చేసి ప్రజల మనోభావాలను దెబ్బ తీస్తూ జైలు పాలు అయ్యాడు. ఇతని ప్రవర్తన లో ఎలాంటి మార్పు రాలేనందున సదరు విషయము పై నంద్యాల జిల్లా కలెక్టర్ నంద్యాల జిల్లా ఎస్ పి కే. రఘువీర్ రెడ్డి ప్రతిపాదనలు పంపగా కలెక్టర్ గారు వీరిపై పీడీ




యాక్ట్ కు ఉత్తర్వులు జారీ చేసినారు.
అక్టోబర్ 23వ తేదీ బుధవారం శిరివెళ్ల ఎస్సై అదుపులోకి తీసుకొని కేంద్ర కారాగారము , కడప జైలుకు తరలించడము అయినది.

# బాంబును నోటితో కొరకడంతో తల పేలిపోయింది.

చిత్తురు జిల్లా మద్యం మత్తులో నాటు బాంబును నోటితో
కొరకడంతో అది పేలిపోయి చిరంజీవి అనే వ్యక్తి మరణించాడు. పేలుడుకు తల ముక్కలైంది. ఈ దుర్ఘటన చిత్తూరు బంగారుపాళ్యం మండలం గడ్డంవారిపల్లెలో జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. అతను మద్యానికి బానిస కావడంతో భార్య పుట్టింటికి వెళ్లిపోయిందని పోలీసులు చెప్పారు. పొలాల్లో అడవి జంతువులను తరమడానికి ఈ బాంబులను ఉపయోగిస్తారని సమాచారం.

## సాయి సిద్ధార్ధ హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో హెూం మంత్రి

లిపశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం పట్టణంలో నూతనంగా నిర్మించిన సాయి సిద్ధార్ధ హాస్పిటల్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర హెూం మంత్రివర్యులు తానేటి వనిత గారు మరియు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి వర్యులు కొట్టు సత్యనారాయణ, గారు

# దేవిచౌక్ శ్రీ బాలాత్రిపుర సుందరీ అమ్మవార్లను దర్శించుకున్న కలెక్టర్ కుటుంబ సభ్యులు

రాజమహేంద్రవరం, దేవిచౌక్ శ్రీ బాలాత్రిపుర సుందరీ అమ్మవార్లను దర్శించుకున్న కలెక్టర్ కుటుంబ సభ్యులుఅత్యంత భక్తశ్రద్ధలతో శ్రీ శ్రీ శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో ఉన్న అమ్మవార్ల కు పూజలు చెడుపై మంచి సాధించిన విజయం కు మారుపేరుగా ప్రతి ఏటా దసరా నవరాత్రులు జరుపుకుంటామని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత పేర్కొన్నారు.మంగళవారం ఉదయం స్థానిక రాజమహేంద్రవరం దేవిచౌక్ లో వేంచేసి ఉన్న ప్రముఖ శ్రీ బాలాత్రిపుర సుందరి దేవి ఆలయం లో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అమ్మవార్ల అలంకరణ లో ఉన్న అమ్మవారిని కుటుంబ సభ్యులుతో కలిసి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం కు దేవిచౌక్ అమ్మవార్ల ఆలయం కు దర్శనీయ ప్రదేశంగా ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. జిల్లా ప్రజలు సుఖ: సంతోషాలతో ఉండాలని అమ్మవార్ల ని కోరుకోవడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొనడం మంచి అనుభూతిని కల్గించిందని మాధవీలత పేర్కొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు కలెక్టర్ దంపతులకు స్వాగతం పలికి, అమ్మవారి సన్నిధిలో పూజాది కార్యక్రమాలు నిర్వహింప చేశారు. అనంతరం అమ్మవారి ప్రసాదం , చిత్రపటాన్ని బహూకరించారు.

# కెసిఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష

నిజామాబాద్,అక్టోబర్24( :
రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వం ఉంటేనే తెలంగాణ అభివృద్ధి చెందుతుందని మంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. దీనిని నమ్మి మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్ పార్టీలో అనేకులు చేరారని, ఇంకా చేరుతారని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన ప్రచారంలోనే బిఆర్ఎస్ విజయం ఖాయమైపోయిందని అన్నారు. ఎన్నికలు ఏకపక్షంగా జరగబోతున్నాయని అన్నారు. కాంగ్రెస్, బిజెపిలను నమ్మి మోసపోయేందుకు ప్రజలు సిద్దంగా చేరని అన్నారు. కేసీఆర్ ఎంతసేపు ప్రజలకు ఏం చేయాలో ఆలోచిస్తారని మంత్రి స్పష్టం చేశారు. మంచినీళ్లు, కరెంట్, ప్రాజెక్టులు ఎలా ఇవ్వాలో కేసీఆర్ ఆలోచించి పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు.
కేసీఆర్‌కు పని మీద, ప్రజల మీద ధ్యాస, అట్టడుగు వర్గాలపై ప్రేమ ఉండబట్టే.. నా రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆలోచిస్తున్నాడని అన్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను మూడోసారి గెలిపించు కోవాలన్న పట్టుదల ప్రజల్లో కనిపిస్తోందని అన్నారు. ఇవాళ రాష్ట్రం సంతోషంగా సుభిక్షంగా ఉందంటే దానికి కారణం కేసీఆర్. కేసీఆర్ ఉన్న తొమ్మిదిన్నరేండ్లలో కరువు, కర్ఫ్యూ లేదు. కాంగ్రెసోళ్లు వస్తే కరువులు, కర్ఫ్యూలు తప్పకుండా వస్తాయని వేముల హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో అగ్రభాగంలో ఉండి, కరుడుగట్టిన ఉద్యమకారుడిగా పని చేసిన వారంతా ఇప్పుడు కెసిఆర్ వెన్నింటి నడుస్తున్నారని, తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డవారు. ఇవాళ బాగా ఆలోచించి ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ వెన్నంటి నడుస్తున్నారని అన్నారు. ఉద్యమ ద్రోహి రేవంత్ రెడ్డి వల్ల కాంగ్రెస్ నిండా మునగడం ఖామని ధ్వజమెత్తారు. బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డేమో ఉద్యమ సమయంలో రాజీనామా చేయకుండా పారిపోయారు. వెన్నుచూపి పారిపోయిన వారు వారైతే…తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడిన నేత కేసీఆర్ అని తెలిపారు. నిన్న మొన్న రాహుల్ గాంధీ వచ్చి చేసిన విమర్శల్లో అర్థం లేదన్నారు. తెలంగాణను పోరాడి తెచ్చుకున్నామని అన్నారు. ఓటుకు నోటు చేసులో అడ్డంగా దొరికిపోయిన దొంగను పక్కన పెట్టుకుని రాహుల్ అవినీతి గురించి మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందన్నారు. రాహుల్ తెలంగాణపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థులు కరువయ్యారని, బిజెపిలో పోటీ చేయడానికి ఎవరూ ముందుకు రావడం లేదని మంత్రి పేర్కొన్నారు. రాహుల్ కుటుంబ పాలన అని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి తెలంగాణలో గాలి లేదు. విషయం లేక రాహుల్, రేవంత్ విషం చిమ్మే ప్రయత్నం చేస్తున్నారు. అబద్ధాలు ప్రచారం చేస్తూ తెలంగాణ ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం కొన్నామని అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. కర్ణాటకలో ఐదు గంటల కరెంట్ కూడా వస్తలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని మంత్రి తెలిపారు. ఇది కాంగ్రెస్ పరిస్థితిఇక్కడ వారి నమ్ముకుంటే మళ్లీ కరెంట్ కోతలు, కరెంట్ మోటర్ల మోతలు తప్పవని అన్నారు. మాట మీద ఉండే నాయకుడు కేసీఆర్ అని మన మేనిఫెస్టో ను, పథకాలను కాంగ్రెస్ కాపీ కొట్టింది. రైతుబంధు ఆలోచన సృష్టికర్త కేసీఆర్. కేసీఆర్ మళ్లీ గెలవాలి. మన తెలంగాణ అభివృద్ధిలో పరుగులు పెట్టాలి. కాంగ్రెస్ చేతిలో పెడితే తెలంగాణ ఆగమైపోతదనే విషయం గ్రహించాలని సూచించారు.

# బిఆర్ఎస్ ప్రచారంలో అగ్రభాగాన ఆ ముగ్గురు

హైదరాబాద్,అక్టోబర్24
బిఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతోంది. పార్టీలో స్టార్ కాంపెయినర్లుగా ఉన్న కెటిఆర్, హరీష్ రావు, కవితలు ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ ముగ్గురే ఎన్నికల బాధ్యతల్ని పూర్తి స్థాయిలో తీసుకుని దూసుకుపోతున్నారు. ఎదుటిపక్షం చేసే విమర్శలను తిప్పికొడుతూ, ప్రజల్లో పథకాలను ప్రచారంలోకి తీసుకుని వెళుతున్నారు. ప్రధానంగా కరెంట్ కష్టా, మంచినీటి వెతలనుంచి ఎలా బయటపడ్డామో చెబుతున్నారు. ప్రతీరోజు అత్యధిక సమయం పార్టీ ప్రచారం కోసం కేటాయిస్తున్నారు. అన్ని నియోజకవర్గాలు చుట్టివచ్చేలా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించి ప్రచారం నిర్వహించిన సిఎం కెసిఆర్ తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించేలా ప్రణాళికలు సిద్దం చేస్తున్నారు. ప్రచార సభల్లో పాల్గొనడం, అసంతృప్తి ఉన్న నేతల్ని బుజ్జగించడం, పార్టీలో చేరికల్ని ప్రోత్సహించడంతో పాటు..పార్టీ పరంగా ఇతర పార్టీల నేతలకు చురుకుగా కౌంటర్లు ఇస్తున్నారు. కేసీఆర్ పూర్తి స్థాయిలో బ్యాక్ గ్రౌండ్ వర్క్‌కే ప్రాధాన్యం ఇస్తున్నారు. నియోజకవర్గాల్లో బహిరంగసభలకు ప్లాన్ చేస్తున్నారు. ఇక ఏరోజూ విడిచిపెట్టకుండా మొత్తం కేటీఆర్, హరీష్ రావు, కవితలే విస్తృతంగా పర్యటిస్తున్నారు. అభ్యర్థుల్ని ప్రకటించిన తర్వాత తెలంగాణ సీఎం కేసీఆర్ దాదాపుగా నెల రోజుల పాటు బయటకు రాలేదు. కొద్ది రోజులు వైరల్ ఫీవర్ .. ఆ తర్వాత చెస్ట్ ఇన్ ఫెక్షన్ వల్ల రాలేదని కేటీఆర్ మీడియాకు చెప్పారు. అయితే ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత ఒక్క సారిగా యాక్టివ్ అయ్యారు. అభ్యర్థులకు బీఫామ్స్ ఇవ్వడంతో పాటు.. వరుసగా నాలుగురోజుల బాటు రోజుకు రెండు చొప్పున బహిరంగసభల్లో పాల్గొన్నారు. మళ్లీ దసరా పండుగ తర్వాత ప్రచారం ప్రారంభిస్తారని సమాచారం ఇచ్చారు. రోజుకు రెండు, మూడు సభల్లో ప్రసంగిస్తారు. అయితే కేసీఆర్ ప్రచారం కన్నా ఎక్కువగా తెర వెనుక పనులు చక్కబెట్టాడనికే ప్రాధాన్యం ఇస్తున్నారు. పార్టీ నేతలు గీత దాటకుండా చూసుకుంటున్నారు. ప్రత్యేకంగా వారికి కొన్ని ప్రాంతాలను కూడా కేటాయించినట్లుగా బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. షెడ్యూల్ రాక ముందు నుంచే వీరు తెలంగాణ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటిస్తున్నారు. పార్టీ బలోపేతంతో పాటు ప్రచార కార్యక్రమాలు, చేరికలను సమన్వయపరుస్తున్నారు. పార్టీలో ఉండే అంతర్గత అసంతృప్తులను కూడా బుజ్జగిస్తున్నారు. మరోవైపు జాతీయ నేతలు తెలంగాణలో ప్రచారానికి వస్తున్నారు. వారు చేసే విమర్శలను తిప్పికొడు తున్నారు. ఓ వైపు ప్రధాని మోదీ, అమిత్ షాలతో పాటు బీజేపీ ముఖ్య నేతలు.. మరో వైపు కాంగ్రెస్ పార్టీ నుంచి రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ ప్రచారానికి వస్తున్నారు. వారు కేసీఆర్ ను టార్గెట్ చేసుకుని విమర్శలు గుప్పిస్తున్నారు. కేసీఆర్ వారి విమర్శలపై స్పందించడం లేదు. బహిరంగసభల్లో కూడా కాంగ్రెస్ పార్టీని నమ్మవద్దని మాత్రమే అంటున్నారు కానీ రాహుల్ లేదా మోదీ తనపై చేస్తున్న విమర్శలకు కౌంటర్ ఇవ్వలేదు. అలాంటి బాధ్యతల్ని కేటీఆర్, కవిత,హరీష్ రావులు తీసుకున్నారు. మోదీ కి కూడా కేటీఆర్ ఘాటు కౌంటర్లు ఇచ్చారు. రాహుల్, ప్రియాంకా గాంధీల విమర్శలకూ . గట్టి సమాధానాలు ఇచ్చారు. జాతీయ నేతల విమర్శలకు..జాతీయ స్థాయిలో ప్రచారం ఇచ్చేలా రివర్స్ కౌంటర్ ఇవ్వడంలో ఈ ముగ్గురూ ముందు వరుసలో ఉంటూ వస్తున్నారు. కేసీఆర్ బహిరగంగా ప్రచార సభలకు మాత్రమే పరిమితం అవుతున్నారు.

# ఎస్సై మహేష్ ఆధ్వర్యంలో విజయదశమిన ప్రత్యేక పూజలు

గిద్దలూరు : ప్రకాశం జిల్లా గిద్దలూరు మండలం లోని స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వి.మహేష్ ఆధ్వర్యంలో విజయదశమి పురస్కరించుకుని వేద మంత్రాల నడుమ శాస్త్రోక్తంగా, భక్తి శ్రద్దలతో, నిష్టతో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజలో పోలీస్ సిబ్బంది రోజువారీ చర్యల్లో ఉపయోగించే పలు రకాల ఆయుధాలతో పాటు మోటారు ట్రాన్సుపోర్ట్ విభాగంలోని వివిధ రకాల పోలీసు వాహనాలకు ఎటువంటి ఆటంకాలు ఎదురు కాకూడదంటూ ప్రార్థిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.కార్యక్రమం లో ఎస్సై వి.మహేష్ తో పాటు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

